జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
బుధవారం 7-1-2026 పేజీలు : 12

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యే లక్ష్యం

- రామగిరి మండలంలో విస్తృత పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



## కాంగ్రెస్‌లో టిక్కెట్ల రచ్చ

- అసలైన కార్యకర్తలకా లేక బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన వారికా
- కష్టపడ్డ వారికే టికెట్లు కేటాయించాలని కార్యకర్తల డిమాండ్

కోరుట్ల,జనవరి 06 ప్రజాజ్యోతిః
మున్సిపల్ ఎన్నికల హడావుడి మొదలవుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ టికెట్ల పంపిణీపై కోరుట్ల పట్టణంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడి, అధికారంలో లేకున్నా కాంగ్రెస్ జెండాను మోసిన నిఖార్సయిన కార్యకర్తలకు టికెట్లు దక్కుతాయా.. లేక టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి జంప్ చేసిన నాయకులకే ప్రాధాన్యం దక్కుతుందా.. అనే ప్రశ్నలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. టిక్కెట్ల కేటాయింపు అంశం ఇప్పుడు పార్టీ కార్యాలయాలకే పరిమితం కాకుండా సోషల్ మీడియాకు చేరింది. ఫేస్‌బుక్, వాట్సాప్ స్టేటస్ లలో, ఇతర సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ కోసం ప్రాణం పెట్టినవారికి టికెట్లు ఎక్కడ.. నిన్న బిఆర్ఎస్.. ఇవాళ కాంగ్రెస్.. రేపు ఎవరు..కొవర్టు రాజకీయాలకు మళ్లీ తావా..అంటూ ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

మిగతా 11లో...



## రామగుండం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం

7 లో..

-క్యాథ్ ల్యాబ్ ను ప్రారంభించాలి-సరిపడా నిధులు కేటాయించండి
-మందులు కొరత లేకుండా చూడండి-అసెంబ్లీలో రామగుండం ఎమ్మెల్యే వినతి



గోదావరిఖని , జనవరి 6(ప్రజా జ్యోతి)ః
రామగుండం కార్మిక క్షత్రంలో ప్రజల అవసరం కోసం పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదని,ఇందుకోసం మరిన్ని నిధులు కేటాయించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం అసెంబ్లీ సమావేశాలలో రామగుండం సమస్యలపై మాట్లాడారు.3లక్షల జనాభా ఉన్న కోల్ బెల్టు ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి సరిపోవడం లేదని...

లక్ష్మినగర్ ఆర్అండ్ఆర్ సైట్‌లో మౌలిక

## వసతుల కొరతపై కలెక్టర్ సీరియస్

- ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

3 లో..

రామగిరి, జనవరి 06 (ప్రజాజ్యోతి) :
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మి లక్ష్మ నగర్ ఆర్అండ్ఆర్ కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల కొరతపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులపై సీరియస్ అయ్యారు. రామగుండం కోల్ మైన్ విస్తరణకు సంబంధించి ఇటీవల నిర్వహించిన మెగా పబ్లిక్ హియరింగ్‌లో లక్ష్మ నగర్ అభివృద్ధిపై తీవ్ర స్థాయిలో వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో, మంగళవారం జిల్లా కలెక్టర్ స్వయంగా కాలనీని సందర్శించి సమస్యలను క్షత్రస్థాయిలో పరిశీలించారు. డిసెంబర్ 19న నిర్వహించిన మెగా కోల్ మైన్ ప్రజాభిప్రాయ..



# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యే లక్ష్యం

## - రామగిరి మండలంలో విస్తృత పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**రామగిరి, జనవరి 06 (ప్రజాజ్యోతి) :**
ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు తప్పనిసరిగా అందేలా అధికారులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. మంగళవారం రామగిరి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్, పలు గ్రామాల్లోని పాఠశాలలు, ఆర్ ఆండ్ ఆర్ కాలనీలు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రామగిరి మండలం చందనపూర్ గ్రామంలోని జడ్పీ హెచ్ఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాలను, అలాగే రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్, లక్ష్మనగర్ ఆర్ ఆండ్ ఆర్ కాలనీలతో పాటు ప్రాథమికోన్నత పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న బోధన, అభ్యాస స్థాయిని పరిశీలించిన కలెక్టర్, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లోని మౌలిక వసతులు, విద్యార్థుల హాజరు, విద్యా వివరాలను యూ.ఐ.డి.సి. వ్యవస్థలో ఎప్పటికప్పుడు నవీకరించాలని, అవసరమైన వసతుల కోసం స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లా యంత్రాంగానికి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యా ప్రమాణాల పెంపే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం రత్నాపూర్ ఆర్ ఆండ్ ఆర్ కాలనీని పరిశీలించిన కలెక్టర్, కాలనీలోని మౌలిక సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పునరావాస కాలనీల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో కమాన్‌పూర్ మండలంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి రెండు నెలలలోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలు అందించే విధంగా సక్రమంగా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజ రాణి, మంథని డీఈపీఆర్ అప్పలనాయుడు, ఏఈలు వరలక్ష్మి, జగదీష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఒరిస్సా కార్మికుల పిల్లలకు యూనిఫామ్స్ అందజేత

**ధర్మారం,జనవరి 6(ప్రజా జ్యోతి న్యూస్):**
ఒరిస్సా రాష్ట్రం నుండి వలస వచ్చి ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికుల కుటుంబాల పిల్లలను ధర్మారం ఎంఈఓ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారికి పాఠశాల యూనిఫామ్ దుస్తులు అందజేశారు. ఇటీవల ఎంఈఓ ప్రభాకర్ ప్రత్యేక సర్వే ద్వారా గుర్తించిన వలస వచ్చిన కార్మికుల పిల్లలు,15 మంది విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందే అన్ని సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు షీలా రెడ్డి,ధర్మారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుసంతోషంమల్లారెడ్డి,ఏ.జ్యోతి,జి.క్రిస్టాంజలీ




నా,డి.శుభాషిణి పాల్గొన్నారు.

# చిన్న ఓదాల గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ధూప దీప నైవేద్యం పూజలు ప్రారంభం



**మంథని, జనవరి 06 (ప్రజాజ్యోతి):**
మంథని మండలం చిన్నఓదాల గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం అంగారక చతుర్థిని పురస్కరించుకొని ధూప దీప నైవేద్యం మొదటి పూజా కార్యక్రమం ప్రారంభించారు. పురోహితులు లోకే జితేందర్, సర్పంచ్ నాగుల శారద రాజయ్య, ఉప సర్పంచ్ వేముల శ్రవణ్ కుమార్, వార్డు సభ్యులు దువాసి సదయ్య, జంజర్ల మొగిలి, ముత్యాల రాజేష్, లింగాల నరేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి దూప దూప నైవేద్యం పథకం మంజూరు చేయించి స్వామివారు నిత్యం పూజలు అందుకునే విధంగా చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వారికి ఆ భగవంతుడు ఎల్లప్పుడు తోడునీడగా ఉండాలని కోరుకుంటూ మొక్కు కోవడం జరిగింది. అనంతరం పురోహితులు లోకే జితేందర్ మడి వస్త్రములు, కండువాతో సత్కరించారు.

# ఓటరు జాబితాను సరిచేయండి

## రామగుండం కమిషనర్ కు టీఆర్ఎస్ డి వినతి



**గోదావరిఖని , జనవరి 6(ప్రజా జ్యోతి):**
రామగుండం కార్పొరేషన్ ఓటరు జాబితాను సరి చేయాలని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ మంగళవారం రామగుండం కార్పొరేషన్ లో కమిషనర్ జె.అరుణ శ్రీ ని కలసి వినతి పత్రం అందజేశారు. 60డివిజన్ లలో డివిజన్ లా వారీగా ఉన్న ఓటర్ జాబితాలలో గందరగోళంగా ఉందని తెలిపారు. 60 డివిజన్ లలో డివిజన్ వారిగా ఓటర్ జాబితాలో ఒక డివిజన్ నుండి మరొక డివిజనుకు వందల సంఖ్యలో ఓట్లు జంప్ అయ్యాయని వివరించారు. మృతి చెందిన వారి ఓట్లు కూడా ఉన్నాయని,వాటిని కూడా తొలగించాలనీ,ఒకవ్యక్తి రెండు,మూడు ఓట్లు కలిగి ఉన్నారని,అలాంటి ఓటర్లను తొలగించాలని కోరారు. కార్పొరేషన్ ఎన్నికలలో పోటీ చేసే కొంతమంది అభ్యర్థులు,దూర ప్రాంతాల్లో ఉన్న బంధువులను రామగుండం నగరపాలక సంస్థ ఓటర్లుగా వారి పేర్లతోనే ఇక్కడ ఓట్లు నమోదు చేయించారని ఆరోపించారు. ఈ ఓటర్ జాబితాలను పున పరిశీలించి ఓటర్ల జాబితలలో మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ స్పందించి రామగుండం తహసిల్దార్ తో మాట్లాడి త్వరలోనే కొత్త ఓటర్ల జాబితాను రూపొందిస్తామని హామీ ఇచ్చినట్లు శంకర్ గౌడ్ చెప్పారు.

# పారిశుద్ధ పనులపై ప్రత్యేక డ్రైవ్

## పత్తిపాక సర్పంచ్ మందాల శ్రావణి హరీష్



**ధర్మారం,జనవరి6(ప్రజా జ్యోతి న్యూస్):**
ధర్మారం మండలం పత్తిపాక గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ పారిశుద్ధ పనులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆధ్వర్యంలో 9వ వార్డులో పారిశుద్ధ పనులు,డ్రైనేజీలో పూడికతీత,పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొలగించారు. గ్రామపంచాయితీ పారిశుద్ధ కార్మికులతో రోడ్లు శు భ్రపరచడం,ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తీయించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రావణి మాట్లాడుతూ... గ్రామంలో ప్రజలందరూ తడి చెత్త,పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచాయితీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో వేయాలని కోరారు. డ్రైనేజీలో చెత్త వేయరాదని తెలిపారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచడానికి ప్రజలు సహకరించాలని కోరారు. సర్పంచి వెంట వార్డు సభ్యులు రేషవేణి మహేష్,గ్రామపంచాయతీ కార్యదర్శి తాళ్ల కిరణ్ కుమార్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యవసర సహాయ నిధి ద్వారా బియ్యం వితరణ

కోనరావుపేట: జనవరి.06(ప్రజా జ్యోతి): కొనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలో బొల్లు మల్లవ్వ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి మల్కాపేట అత్యవసర సహాయ నిధి ద్వారా నిరుపేద కుటుంబానికి యాభై కిలోల బియ్యం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు రావాలని, బాధిత కుటుంబాలకు సహాయం చేయడం మన సామాజిక బాధ్యత అని తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎలాగందుల హరీష్ ఉపాధ్యక్షులు సాగర్ల నారాయణ గణేష్ బీరయ్య తిరుపతి రవి వెంకటేష్ రమేష్ బాలరాజ్ లు పాల్గొన్నారు.



# జిల్లా గ్రంథలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ కి పరామర్శ

**వారి తండ్రికి నివాళులు అర్పించిన ఎంపీ వంశీకృష్ణ**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 6: పెద్దపల్లి జిల్లా గ్రంథలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి ఇటీవల మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణమృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి సమాజానికి చేసిన సేవలను స్మరిస్తూ, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీపీగా దూడం వెంకటసాంబమూర్తి నియామకం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 6 ,(ప్రజాజ్యోతి): పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి మరియు అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా సీనియర్ న్యాయవాది దూడం వెంకట సాంబమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీపీగా ఆయన ప్రభుత్వం తరఫున పోలీస్ క్రిమినల్ కేసుల్లో వాదనలు వినిపించనున్నారు. అలాగే ప్రభుత్వ ప్రయోజనాల పరిరక్షణకు అనుగుణంగా న్యాయపరమైన వ్యవహారాల్లో తగిన చర్యలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణారావు, గోపగాని సారయ్య గౌడ్, నూగిళ్ళ మల్లయ్యతో పాటు పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్, బార్ సీనియర్ న్యాయవాదులు, తోటి న్యాయవాదులకు దూడం వెంకట సాంబమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.




# లక్ష్మీనగర్ ఆర్అండ్ఆర్ సైట్‌లో మౌలిక వసతుల కొరతపై కలెక్టర్ సీరియస్

**- ప్రత్యక్షంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



రామగిరి, జనవరి 06 (ప్రజాజ్యోతి) : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్ ఆర్అండ్ఆర్ కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల కొరతపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులపై సీరియస్ అయ్యారు. రామగుండం కోల్ మైన్ విస్తరణకు సంబంధించి ఇటీవల నిర్వహించిన మెగా పబ్లిక్ హియరింగ్‌లో లక్ష్మ నగర్ అభివృద్ధిపై తీవ్ర స్థాయిలో వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో, మంగళవారం జిల్లా కలెక్టర్ స్వయంగా కాలనీని సందర్శించి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిసెంబర్ 19న నిర్వహించిన మెగా కోల్ మైన్ ప్రజాభిప్రాయ సేకరణలో రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు లక్ష్మ నగర్ ఆర్అండ్ఆర్ ప్లాట్లలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఓసిపి టు విస్తరణ కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులకు కేటాయించిన లక్ష్మ నగర్ ఆర్అండ్ఆర్ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి కాలనీని పరిశీలించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా లక్ష్మ నగర్ కాలనీవాసులు తమ గోడును వెల్లబోసుకున్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా లేనందున మురుగు నీరు ఎక్కడికక్కడ మురికి కుంటలుగా ఏర్పడడంతో ఆరోగ్య సమస్యలకు దారి తీస్తోందని తెలిపారు. కాలనీలో అంతర్గత రోడ్లు నిర్మించకపోవడంతో వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని, తాగునీటి పైప్‌లైన్ వ్యవస్థ లేక రోజువారీ అవసరాలకు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోయారు. లక్ష్మ నగర్ అభివృద్ధి కోసం ఇటు ప్రభుత్వానికి, అటు సింగరేణి యాజమాన్యానికి పలుమార్లు వినతిపత్రాలు, విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పనులు చేయకపోవడం తమను తీవ్ర నిరాశకు గురి చేసిందని కాలనీవాసులు పేర్కొన్నారు. నిర్వాసితుల పునరావాసం అనేది కేవలం ప్లాట్లు కేటాయించడమే కాకుండా, సంపూర్ణ మౌలిక వసతులు కల్పించి గౌరవప్రదమైన జీవనానికి మార్గం సుగమం చేయాలని వారు స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణలో లేవనెత్తిన అంశాలపై సుదీర్ఘంగా విచారణ చేపట్టి, లక్ష్మ నగర్ ఆర్అండ్ఆర్ కాలనీ అభివృద్ధిలో ప్రభుత్వ శాఖలు, సింగరేణి సంస్థ సంపూర్ణ బాధ్యతతో వ్యవహరించాలని కాలనీవాసులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు. సమస్యలు పరిష్కరించకుండా మైనింగ్ విస్తరణకు అనుమతులు ఇవ్వడం అన్యాయమని, ముందుగా ఆర్అండ్ఆర్ కాలనీల అభివృద్ధి పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి తహసీల్దార్ పర్వంది సుమన్, సింగరేణి ఎస్టేట్ మేనేజర్ కలవేన ఐలయ్య, ఎన్విరాన్‌మెంట్ ఏజీఎం పార్థిరెడ్డి రాజిరెడ్డి, సివిల్ డీజీఎం బి. రాజేంద్ర కుమార్ లతో పాటు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్, మనీ నాయకులు సూత్రం శ్రీధర్, అల్వాల రాజయ్య, గుగ్గిళ్ళ సోమయ్య, బొజ్జపల్లి శ్రీ సాయి, బైరంగుల యాదగిరి, ఏత్తడి నరసయ్య, ఏకు రవీందర్, బండారి మల్లేష్, మొగిలి, లక్ష్మరెడ్డి, రామిల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను అనుసరించి ఆదరించాలి

**ఆల్ఫోర్స్‌లో వైభవంగా సంక్రాంతి సంబరాలు- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**



సుల్తానాబాద్, జనవరి 6: (ప్రజా జ్యోతి): భారతదేశంలో ప్రాచీన కాలం నుంచి కొనసాగుతున్న సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరం తప్పకుండా అనుసరించి ఆదరించాల్సిన అవసరం ఉందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా మంగళవారం సుల్తానాబాద్‌లోని ఆల్ఫోర్స్ పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ ఐక్యతకు ప్రతీకగా మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతి పండుగకు ప్రత్యేకమైన విశిష్టత ఉందన్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండి, రైతుల ఇళ్లలో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కనుమరుగవుతున్న పండుగలను పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు పరిచయం చేస్తూ, ప్రతి పండుగ వెనుక ఉన్న ఆధ్యాత్మికత, సంస్కృతిని తెలియజేస్తూ పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకొస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, తుపాకి రాముని మాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే ముగ్గులు, గొబ్బెమ్మలు, భోగిమంటలు, గాలిపటాలు, పిండివంటలు తదితర కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం పల్లెటూరి వాతావరణాన్ని తలపించింది. భోగిమంటల చుట్టూ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. కుల, మతాలకు అతీతంగా జరుపుకునే సంక్రాంతి సంబరాలను అద్భుతంగా రూపుదిద్దిన అధ్యాపక బృందానికి నరేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఏఐటియుసి నూతన క్యాలెండర్‌ల ఆవిష్కరణ



అగ్నిధార న్యూస్ ,(రామగుండం): సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీఒవన్ బ్రాంచి ఆధ్వర్యంలో మంగళవారం సింగరేణి బి గెస్ట్ హౌస్‌లో నూతన సంవత్సర క్యాలెండర్‌లను కాంట్రాక్టు కార్మికులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ విషయాన్ని యూనియన్ ఆర్జీఒవన్ బ్రాంచి అధ్యక్షులు ఎం.ఎ. గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, రూ. 40 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్ పథకాలు పూర్తిస్థాయిలో అమలయ్యేలా యూనియన్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంట్రాక్టు వర్కర్స్ పాల్గొని యూనియన్ చేపడుతున్న ఉద్యమాలకు తమ మద్దతు తెలిపారు.

# కోట్ల విలువైన భూమిని కొల్లగొట్టిన మాజీ సర్పంచ్

**- న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 6 :** తన మానసిక స్థితిని ఆసరాగా చేసుకుని రూ.కోట్ల విలువైన వ్యవసాయ భూమిని డబ్బులు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితులు అధికారులను కోరారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన రాజు శంకరయ్య, అతని కుమారుడు సతీష్ ఈ మేరకు ఆరోపణలు చేశారు.వారి కథనం ప్రకారరౌ కామన్‌పూర్ మండలం పేరపల్లి శివారులో తమకు చెందిన 4 ఎకరాలు 28 గుంటల వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. 2023లో జరిగిన రోడ్డు ప్రమాదంలో తాను మతిస్థిమితం కోల్పోయిన పరిస్థితిని అవకాశంగా మలచుకొని, మభ్యపెట్టి, మద్యానికి బానిసను చేసి, బెదిరింపులు, భౌతిక దాడులు చేస్తూ ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, రాఘవాపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు వెంకటేషం తన పేరున భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపించారు.రూ.2 కోట్లకు పైగా విలువ చేసే భూమిని అధికారులతో కుమ్మక్కై బ్లాక్‌లిస్ట్ నుంచి తొలగించి మరీ ఆక్రమించుకున్నారని వాపోయారు. ఈ వ్యవహారంలో చుంచు సదయ్య అనే వ్యక్తి మధ్యవర్తిత్వం చేశాడని తెలిపారు. తనను మూడు నెలల పాటు వెంకటేశం ఇంట్లోనే నిర్భందించి, మానసిక ఆసుపత్రిలో చికిత్స చేయిస్తూ మంచివాడిలా నటించి సంతకాలుచేయించుకున్నారనికన్నీ  పర్యంతమయ్యారు.ప్రస్తుతం తమ కుటుంబం రోడ్డున పడిందని, రాజకీయ పలుకుబడితో తమను బెదిరింపులకు గురిచేస్తున్నారని భయాందోళన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి తమ భూమిని తమకు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాలలో ఉచిత శిక్షణ

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి  -06:** నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ రంగాలలో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని నిరుద్యోగ గిరిజన యువతి,యువకులు ఐటిఈఎస్ , లాజిస్టిక్స్, టెలికాం సెక్టార్, వ్యవసాయ సెక్టార్, ఆటోమేటిక్ ఎలక్ట్రానిక్స్ హెల్త్ కేర్ రిటైల్ టూరిజం, హాస్పిటాలిటీ ,బ్యూటీ ,వెల్నెస్, ఫ్యాషన్ మొదలగు వివిధ రంగాలలో ట్రైకార్ సంస్థ హైదరాబాద్  శిక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని , ఇతర వివరాలకు కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**సుల్తానాబాద్ జనవరి 6 (ప్రజాజ్యోతి) :** సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ళ గ్రామంలో ఈ నెల 28వ తేదీ నుంచి దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సుల్తానాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బషీరుద్దీన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, రహదారి సౌకర్యాలు, వాహనాల పార్కింగ్, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య బృందాల ఏర్పాటు, పోలీస్ భద్రతతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.జాతర విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖ తమ పరిధిలోని బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని తాసిల్దార్ సూచించారు. ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ  దివ్య దర్శన్ రావు, ఎస్సై చంద్రకుమార్, విద్యుత్ శాఖ ఏఈ సైఫ్ అలీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్, ఆర్‌అండ్‌బీ ఏఈ గుణశేఖర్ రెడ్డి, వైద్యాధికారి ఉదయ్, పీఆర్ ఏఈ సచిన్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి, దేవాదాయ శాఖ అధికారి శంకర్, మున్సిపల్ కార్యాలయ మేనేజర్  అలీ ముద్దిన్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కోనరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**



**కోనరావుపేట: జనవరి.06(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండల మార్కెట్ కమిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో పలు అభివృద్ధి పనులకు 51 లక్షల 55 వేల రూపాయలు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేశారని కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య తెలిపారు కొనరావుపేట మండల మార్కెట్ కమిటీ పరిధిలో ప్రహరీ గోడ,ఆర్చి నిర్మాణానికి, పలు గ్రామాల్లో మార్కెట్ యార్డు పరిధిలో లైట్స్ ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేశారని నిధులు మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి  తుమ్మల నాగేశ్వరరావు లకు మార్కెట్ కమిటీ పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

# భూపాలపల్లి జిల్లా ఎస్పీని కలిసిన కల్లు గీత కార్మిక గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి మారగోని శంకర్ గౌడ్



**మంథని, జనవరి 06 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ఎస్పీగా సంకీర్థ్ నూతనంగా బాధ్యతలు స్వీకరించగా కల్లు గీత కార్మిక గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి మారగోని శంకర్ గౌడ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ సంకీర్థ్ కు పుష్పగుచ్ఛం అందిచి స్వాగతం పలికి, మీ సేవా భావం, నాయకత్వంతో మా ప్రాంతం మరింత సురక్షతంగా మారాలని హృదయపూర్వక ఆకాంక్షస్తున్నామని మారగోని శంకర్ గౌడ్ అన్నారు. ఆయనతోపాటు భూపాలపల్లి జిల్లా  కల్లుగీత సంఘ అధ్యక్షుడు అరిగెల వెంకటరాజం గౌడ్, ధన్వాడ మాజీ సర్పంచ్ కరెంగల తిరుపతి గౌడ్ లు పాల్గొన్నారు.

# డి.ఎస్.పి నాగేంద్ర చారికి సీనియర్ సిటిజన్ సత్కారం



**సిరిసిల్ల టౌన్ ,జనవరి 06(ప్రజాజ్యోతి):** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ, రాష్ట్ర ఉపాధ్యక్షలు డాక్టర్ జనపాల శంకరయ్య, అధ్యక్షలు చేపూరి బుచ్చయ్య ఆధ్వర్యంలో నూతన బాధ్యతలు స్వీకరించిన డిఎస్పి నాగేంద్ర చారికి స్వాగతం పలికి, శాలువతో సత్కరించి సీనియర్ సిటిజన్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. సీనియర్ సిటిజన్ మొండి కేసులను గురించి సహకరించాలని, గుణపాఠం చెప్పాలని కార్యవర్గం కోరారు. తల్లిదండ్రులను చూడని పిల్లలను చట్టరీత్యా చర్యలు గైకొంటామని సెలవిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోడం నారాయణ, కోశాధికారి దొంత దేవదాసు, ఉపాధ్యక్షలు శ్రీ గాద మైసయ్య, ఎనుగుల ఎల్లయ్య, అంకారపు జ్ఞానోభ, గజ్జల్లి రామచంద్రం, గుడ్ల శ్రీధర్ ఇరుకుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్టిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతి



**సిరిసిల్ల టౌన్ జనవరి 06(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు మార్పు బాలకృష్ణమ్మ 13వ వర్ధంతినీ టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మార్పు బాలకృష్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఉపాధ్యాయ లోకానికి విశేష సేవలను అందించిన మహనీయునికి టిఆర్టిఎఫ్ జిల్లా నాయకులు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయనగారి నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆసాని అనిల్ రెడ్డి, టిఆర్టిఎఫ్ నాయకులు గోలి రాధకిషన్, గుగులోతు రమేష్, ఇప్పకాయల ప్రకాష్, గాజెంగి విష్ణు, సుల్తాన్ రాజు, బూట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ని కలిసిన బీజేపీ శ్రేణులు



**తిమ్మాపూర్ జనవరి 6 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల శ్రేణులు మంగళవారం కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసినట్లు మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరుతూ రాంహన్మాన్ నగర్ ఉప సర్పంచ్ అందె శేఖర్, వార్డు సభ్యులు ప్రవీణ్,కొమ్ము శేఖర్, బీజేపీ నాయకులు పిస్క క్రిష్ణకిషోర్ లు కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావు తో కలిసి మంత్రి కి వినతి పత్రం ఇచ్చారు.తమ ఆశ్రమం లో అభివృద్ది పనులకు నిధులు కేటాయించాలని శ్రీరామచంద్ర ఆశ్రమం కాలనీ, అధ్యక్షులు రామరాజు, కార్యదర్శి అశోక్, సభ్యులు శ్రీరాములు,ఆశ్రమం మేనేజర్ మాచర్ల అంజయ్య లు మంత్రి ని కోరారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, తదితరులు కేంద్ర మంత్రి ని కలిసిన వారిలో ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలి

### ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు

**గోదావరిఖని, జనవరి 6(ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సిఐ బి.రాజేశ్వరరావు తెలిపారు.మంగళవారం మార్కండేయ కాలనీలోని కాకతీయ జూనియర్ కాలేజ్ లో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ టు వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్,వాహనానికి సంబంధించిన సర్టిఫైట్లు అందుబాటులో ఉంచుకోవాలని,ఫోర్ వీలర్ అయితే సీట్ బెల్ట్ ట్రాఫిక్ సిగ్నల్స్ ను,మద్యం సేవించి వాహనం నడపవద్దని సెల్ ఫోను మాట్లాడుతూ బండి నడపవద్దని,ఈ విషయం పై విద్యార్థులు వారి తల్లిదండ్రులకు చెప్పాలని సిఐ సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఈ.ఉపేందర్,ఎస్సై జి.హరి శేఖర్ కళాశాల సిబ్బంది ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల హామీ కాదు

## ప్రజల కల నెరవేర్చిన సర్పంచ్

**వీణవంక, జనవరి 6 (ప్రజాజ్యోతి):** కొండపాక గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గ్రామానికి మానేరు నీరు తీసుకొస్తామని ఇచ్చిన తొలి హామీని గెలిచిన వెంటనే నెరవేర్చుతూ సర్పంచ్ దాట్ల వీరస్వామి తన మాటను నిలబెట్టుకున్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం మానేరు జలాలను కొండపాక గ్రామానికి తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలను ప్రారంభించారు.ఈ నిర్ణయంతో గ్రామంలో తాగునీరు, సమస్యలు శాశ్వతంగా పరిష్కారమయ్యే దిశగా కీలక అడుగు పడిందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల హామీల అమలే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ నాయకత్వంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ దాట్ల వీరస్వామి మాట్లాడుతూ,"ఎన్నికల సమయంలో ప్రజల కు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తాం. కొండపాక గ్రామ అభివృద్ధే మా లక్ష్యం. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తాం" అని తెలిపారు.



# ప్రజల విశ్వాసం పొందితేనే విజయం సాధిస్తాం

**ముత్తారం మండలంలో కార్యకర్తల కు మంచి చైతన్యం ఉంది**

**బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకే ప్రాముఖ్యత-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**




**ముత్తారం జనవరి ,06 (ప్రజా జ్యోతి):** ఎన్నికలు వస్తే ప్రలోభాలకు గురి కాకుండా ప్రజాస్వామ్యం గెలిచేలా ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం ముత్తారం మండల కేంద్రంలో వెంకటలక్ష్మ గార్డెన్ లో మండల బి.ఆర్ఎస్ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పుట్టమధు పాల్గొని మండలంలోని నూతనంగా గెలిచిన బి. ఆర్. ఎస్ సర్పంచులకు వార్డు మెంబర్లకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో మనం పని చేయకనో సేవ చేయకనో ఓడిపోలేదని, బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందా అని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆలోచనకు వచ్చారని అన్నారు. కేవలం మాయమాటలు, అబద్దాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల గడుస్తున్నా ఏ గ్రామంలోనైనా నయా పైసా పని చేసిండ్లా అని ఆయన ప్రశ్నించారు.పైసలు ఉంటేనే గెలుస్తామని అనుకోవద్దని, ఎప్పుడు పైసలు గెలువవన్నారు. డబ్బులు గెలిస్తే మనం గెలువలేమనే విషయాన్ని గమనించాలని, డబ్బు ప్రభావాన్ని తట్టుకుని ప్రజల విశ్వాసాన్నిపొందితే విజయం సాధించగలమని ఆయన కార్యకర్తలతో అన్నారు. నియోజకవర్గంలో పైసల ప్రలోభాలను మొదలు పెట్టింది మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అని, ఎన్నికలప్పుడు ఓటు వేయి ఇచ్చి ఎన్నికల తర్వాత వేలకు వేలు ఇచ్చి నాయకులను కొనుగోలు చేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి సర్పంచ్ ఎన్నికలకు పైసల ప్రలోభాలను తీసుకువచ్చారని, రాబోయే ఎన్నికల్లో ఇంకా ఎంత ఖర్చు చేస్తారో ఊహించుకోవాలన్నారు. మండలంలో మంచి చైతన్యం ఉందని, నాలుగు గ్రామాల్లో సర్పంచ్ లను గెలిపించుకున్నారని,మరికొన్నిచోట్ల ఒకటి రెండు ఓట్ల తేడాతో ఓడిపోయారని ఆయన అన్నారు. ఇప్పటికి అనేకగ్రామాల్లో కాంగ్రెస్పార్టీకి చెందిన వాళ్లే పూరిగుడిసెల్లో ఉంటున్నారంటే దుదిళ్ల శ్రీధర్ ముందుచూపు లేదు అని చెప్పవచ్చని ఆయన అన్నారు. ఎప్పటికైనా కార్యకర్తనే పార్టీకి సుప్రీం అని, ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకే అత్యంత ప్రాముఖ్యత ఉంటుందన్నారు. ఒకప్పుడు కార్యకర్తలంటే నాయకులు భయపడేవారని, కానీ ఈనాడు కార్యకర్తలే భయపడే స్థాయికి వచ్చిందని, గెలిచే వరకు మాత్రమే ఆదరించి ఆ తర్వాత మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ విషయాన్ని కార్యకర్తలు గమనించాలని వంద మందిలో పదిమంది తప్పు చేసే వారు ఉంటారని, అలాంటి వారిని మిగిలిన తొంబై మంది కంట్రోల్ చేయాలే కానీ అలా జరుగడం లేదన్నారు. కానీ నిక్కాసైన కార్యకర్త మాత్రం మా నాయకుడు నిలబడాలే మా పార్టీ నిలబడాలని ప్రశ్నిస్తాడని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు బి.ఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మండల మహిళా అధ్యక్షులు పప్పు స్వరూప చంద్రమౌళి, నూతన సర్పంచులు సుధాటి రవీందర్రావు, అత్తె చంద్రమౌళి, పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి, నక్క రాజేశ్వరి రాజయ్య, మాజీ సర్పంచ్ నూనె కుమార్, ఇల్లందుల అశోక్ గౌడ్, నాంసాని సమ్మయ్య, చల్ల సమ్మయ్య, అన్ని గ్రామాల శాఖ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కోరా పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు




**కరీంనగర్ టౌన్, జనవరి 6 (ప్రజాజ్యోతి):** మన సంతోషం మనకు ఆనందం కలిగించే విధంగా ఉండాలే తప్ప ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదని ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీముల్లాషా అన్నారు.మంగళవారం 37వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల కోర ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలోరోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కరీంనగర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీముల్లా షా, కోర ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ వంగల సంతోష్ రెడ్డి, ఎస్ వి జె సి విద్యాసంస్థల డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ, సామాజికవేత్త గన్ శ్యాం ఓజా లు హాజరై రోడ్డు ప్రమాదాల నివారణ, తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు.మొదటగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు పాఠశాల సిబ్బంది ఘన స్వాగతం పలికారు. వారికి పుష్పగుచ్ఛాలను అందించి. శాలువాలతో సత్కరించారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటాన్ని బహుమతిగా అందించారు. అనంతరం రోడ్డు భద్రతకు సంబంధించి పోస్టర్ను విద్యార్థులచే ఆవిష్కరించారు. ప్రతి ఒక్క విద్యార్థి రోడ్డు భద్రతకు సంబంధించిన ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించాలనితద్వారా మనము క్షేమంగా ఉండటమే కాకుండారోడ్డుపైన ప్రయాణించే తోటి వారు కూడా క్షేమంగా ఉండగలుగుతారని తెలిపారు. ముఖ్యంగా టీనేజీ వయస్సు కల యువకుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ ఉంచి.. వారికి లైసెన్సు వచ్చిన తర్వాతే వాహనాన్ని అందించాలని కోరారు. మైనర్లు వాహనం నడిపి ప్రమాదానికి బాధ్యులు అయితే. మైనర్లకు వాహనం ఇచ్చిన యజమానిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి. కఠినమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.. ఎస్ వి జె సి విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరి మహిపాల్ రెడ్డి, ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీముల్లాషా తోపాటు, కోర ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ వంగల సంతోష్ రెడ్డి, ఎస్ వి జె సి విద్యాసంస్థల డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, కాంతాల రాంరెడ్డి, మేడవెంకట వరప్రసాద్, సామాజికవేత్త గన్ శ్యాం ఓజా, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంగి, భీమారంలో నూతన అగ్నిమాపక కేంద్రాలు మంజూరు చేయాలి



**వేములవాడ జనవరి, 6: ప్రజాజ్యోతి.**

రుద్రంగి మండల కేంద్రంలో ఇప్పటికే అగ్నిమాపక కేంద్రం కోసం ప్రతిపాదనలు పంపడం జరిగింది.తెలంగాణ శాసనసభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.వేములవాడ నియోజకవర్గంలో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రుద్రంగి, భీమారం ప్రాంతాల్లో నూతన అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభలోప్రభుత్వాన్నికోరారు.నూతనఅగ్నిమాపకకేంద్రాలఏరా ్పటుకుసంబంధించినప్రశ్నపైసభలోమాట్లాడినఆయన,వేములవాడ నియోజకవర్గంరెండుజిల్లాలపరిధిలోవిస్తరించిఉందనితెలిపారు,వే ములవాడలోమాత్రమేఅగ్నిమాపకకేంద్రంఉండగా,రుద్రగిమండల ంవేములవాడకుసుమారు25కిలోమీటర్లదూరంఉండట కోరుట్లకుడామరో25కిలోమీటర్లదూరంలోఉన్నందున,మధ్యప్రాం తాల్లోఅగ్నిప్రమాదాలుజరిగినప్పుడుతక్షణసహాయంఅందడంలోఆ లస్యంజరుగుతున్నదనిసభదృష్టికి తీసుకువచ్చారు.రుద్రంగి మండల కేంద్రంలో నూతన అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తే, ఆ ప్రాంతంతో పాటు మానాల, నిజామాబాద్ జిల్లాల సరిహద్దుగ్రామాలకుకూడా ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు..రుద్రంగి మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రంఏర్పాటుకైఇప్పటికేప్రభుత్వానికి దరఖాస్తు చేసి, అవసరమైన విధివిధానాలకుసంబంధించిననివేదికలను కూడా సమర్పించినట్లు తెలిపారు.అదేవిధంగా జగిత్యాల జిల్లాలో నూతనంగా ఏర్పడిన భీమారం మండలం నుంచి కోరుట్లకు దూరం ఎక్కువగా ఉండటంతో, అగ్నిమాపకకేంద్రంమంజూరు చేస్తేప్రాంతప్రజలకుఅత్యవసరపరిస్థితిలోసకాలంలోసేవలుఅందు బాటులోకి వస్తాయని వివరించారు.ఈ నేపథ్యంలో రుద్రంగి, భీమారం నూతనంగాఅగ్నిమాపక కేంద్రాలు మంజూరుచేసిఏర్పాటుచేయాలనిమంత్రివర్గసభ్యులను, రాష్ట్రప్రభుత్వాన్ని ఈ సభ ద్వారా ప్రభుత్వ విప్ విజ్ఞప్తి చేశారు.

# బండి సంజయ్ జన్మదిన సందర్భంగా మోడీ కానుకగా సైకిళ్ల పంపిణీ





**కొనరావుపేట: జనవరి.06(ప్రజా జ్యోతి):**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన సందర్భంగా,మోదీ కానుకగా సైకిళ్లు పంపిణీ చేశారు.కోనరావుపేట మండలంలోని నిమ్మపల్లి,మర్రిమడ్ల గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం, భారతీయ జనతా పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ధర్మారం సర్పంచ్,ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాషాయ కమల దళపతి బాలాజీ మాట్లాడుతూ,మన కోనరావుపేట మండల కేంద్రంలోని సుద్దాల పాఠశాలలో చదువుకున్న విద్యార్థి సాయి కృష్ణ పరీక్ష పే చర్చ కార్యక్రమం లో పాల్గొని మన తెలంగాణ లో మన కోనరావుపేట పాఠశాల పేరును తెచ్చి నా ఘనత, దక్కిందని అందరు కష్టపడి ఇష్టంగా చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందని, అన్నారు అలాగేవిద్యార్థులకు ఇది ఒక పండుగ రోజని కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా, ఃమోడీ కానుకఃగా మీరు సైకిళ్లను అందుకోవడం చాలా సంతోషకరమణి మేము చదువుతున్న సమయంలో మాకు ఇలాంటి అవకాశాలు రాలేదని,ఈ రోజు విద్యార్థుల కు సహాయ సాకారాలు అందిస్తున్నారని అన్నారు పదవ తరగతి పిల్లలకు పరీక్ష ఫీజు లు కూడా చెల్లించారాని గుర్తు చేశారు చదువులో ముందుండి తల్లి దండ్రులు కు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని తెలిపారు అలాగే చాలా కాలంగా విద్యార్థుల కష్టాలను చూస్తున్న వ్యక్తిగా సంజయన్న అలాంటి కష్టాలు ఎదుర్కోవడం వలన మళ్లీ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు కు ఎలాంటి బారం కాకుండా చూడాలని,దూర ప్రాంతాల నుండి నడుచుకుంటూ వచ్చే విద్యార్థులు అలసిపోతున్నారని ఇప్పుడు ఆ కష్టం తప్పిందని ఈ సైకిల్ కేవలం ఒక వాహనం మాత్రమే కాదు, ఇది మీ సమయాన్ని కూడా ఆదా చేసే ఒక సాధనమని మిగిలిన సమయాన్ని మీరు చదువుకు కేటాయించాలని అన్నారు బండి సంజయ్ కి ఇచ్చే బహుమతి మీరు తిరిగి ఇచ్చే కృతజ్ఞత ఒక్కటేపదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించడమేనాని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల నిమ్మపల్లి మరియు మరిమడ్ల ప్రధానోపాధ్యాయులు , మరియ గ్రామ సర్పంచ్ లు, ఎంఈఓ మురళినయక్,అమ్మ ఆదర్శ పాఠశాల,అధ్యక్షరాలు, అజ్మీర్ తండా సర్పంచ్ జయరాం,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, మర్తనపేట మాజీ సర్పంచ్ జవ్వజి తిరుపతి గౌడ్,జిల్లా కౌన్సిల్ నెంబర్ గొట్టే రామచంద్రం,బీజేపీ ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్,బీజేపీ ఉప అధ్యక్షులు చీకట్ మధు,ఎడ్ల సుధాకర్, చింతల పరుశురాం, వేల్పుల తిరుపతి, మల్లవేణి విజయ్,దుర్గం తిరుపతి,యశోద రాజు , వేల్పుల మైపాల్, శంకర్, దూర్ల శంకర్, అసరి అరుణ్ బంట్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ కి ఎంపీ పరామర్శ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 6:**



పెద్దపల్లి జిల్లా గ్రంథలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి ఇటీవల మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.అంతటి అన్నయ్య గౌడ్ తండ్రి సమాజానికి చేసిన సేవలను స్మరిస్తూ, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని ఎంపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం

## గ్రామ పాలనాధికారిపై సస్పెన్షన్ వేట

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 6, (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ విధుల్లో నిర్లక్ష్యం, అధికార ఆదేశాలను పట్టించుకోకపోవడం వంటి ఆరోపణలపై ఓ గ్రామ పాలనాధికారిపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంది. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలానికి చెందిన గ్రామ పాలనాధికారి (జీపీఓ) సాకినారపు మొగిలిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష (ఐఏఎస్) ఉత్తర్వులు జారీ చేశారు.

ఓదెల తహసీల్దార్ పంపిన నివేదిక ఆధారంగా ఈ చర్య తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కార్యాలయంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సమయంలో కూడా సదరు అధికారి విధులకు హాజరు కాకపోవడం, అధికారిక ఫోన్ కాల్స్, సందేశాలకు స్పందించకపోవడం ద్వారా తన బాధ్యతలను విస్మరించాడని నివేదికలో పేర్కొన్నారు. దీంతో గ్రామ పాలన, ఫీల్డ్ స్థాయి పనులు తీవ్రంగా ప్రభావితమయ్యాయని జిల్లా అధికారులు గుర్తించారు.ఈ వ్యవహారంపై క్రమశిక్షణ చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించగా, విచారణ పూర్తయ్యే వరకు సాకినారపు మొగిలిని సస్పెన్షన్‌లో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏపీ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) రూల్స్ఉ1991 (తెలంగాణ అడాప్టేషన్ ఆర్డర్ఉ2016)లోని నిబంధనల ప్రకారం ఈ చర్య తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.సస్పెన్షన్ కాలంలో సంబంధిత అధికారి ప్రధాన కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా విడిచి వెళ్లరాదని ఆదేశించారు. అలాగే సస్పెన్షన్ సమయంలో అర్ధ వేతన సెలవు మేరకు జీవన భృతి (సబ్సిస్టెన్స్ అలవెన్స్)తో పాటు డీఏ, ఇతర భత్యాలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, నిర్లక్ష్యాన్ని సహించబోమని ఈ చర్య స్పష్టమైన సందేశంగా నిలుస్తోందని జిల్లా వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

# ప్రైవేట్ ఆసుపత్రులకు ఐ హెచ్ ఐ పి వెబ్‌సైట్ శిక్షణ

## నివేదికలు తప్పనిసరిగా నమోదు చేయాలి

### జిల్లా వైద్య అధికారి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) జనవరి 6::** జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ భవనం, మినీ సమావేశ మందిరంలో పెద్దపల్లి జిల్లా అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్స్, డయాగ్నొస్టిక్ కేంద్రాల సిబ్బందికి ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్ (×ఎ×ప్రా) వెబ్‌సైట్‌లో నివేదికలు నమోదు చేయడం పై శిక్షణ ఇవ్వడం జరిగిందని.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా._. ప్రమోద్ కుమార్ అన్నారు, “ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి, క్లినిక్, డయాగ్నొస్టిక్ కేంద్రం ప్రతిరోజూ ఓపి కేసులు, ల్యాబ్‌లో నిర్ధారణ అయిన కేసుల సంఖ్య, ఎపిడెమిక్‌కు కారణమయ్యే వ్యాధుల వివరాలను ఫారమ్‌లో నమోదు చేయాలి. ఈ నివేదికలపై ప్రతీ నెల రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్ష జరుగుతుంది.పోర్టల్‌లో నివేదికలు నమోదు చేయని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నొస్టిక్ కేంద్రాలపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ఉ2010 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందువల్ల యజమానులు తమ సిబ్బందిచే నివేదికలు సమయానికి నమోదు చేయడానికి చర్యలు తీసుకోవాలి అని సూచించారు.కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి. శ్రీరాములు, ఎపిడమియాలజిస్ట్ నరేష్, డిస్ట్రిక్ట్ డాటా మేనేజర్ మహేంద్ర్ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన సదస్సు






**కొనరావుపేట: జనవరి.06(ప్రజాజ్యోతి):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, డిఎల్ఎస్ఎ పి లక్ష్మణాచారి సూచనల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు ఈ సదస్సులో ముఖ్య అతిథిగా సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు చట్టాలు,పిల్లల హక్కులు,బాలపర్యవేక్షణ, బాల్య వివాహాలు, బాలల హక్కుల రక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా గాలి పటాలకు ఉపయోగించే చైనా మాంజాపై నిషేధం విధించిందని, కాటన్ దారాలు మాత్రమే వాడాలని అన్నారు.ఈ సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు.చింతోజు భాస్కర్, న్యాయవాదులు.ఆడెపు వేణు,గుర్రం ఆంజనేయులు, కుంట శ్రీనివాస్,తవుటు మధు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆడెపు రాజేశం,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు న్యాయ సేవాధికార సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం గౌరవ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు రహదారి భద్రత కార్యాచరణ2026 పై రూపొందించిన వాల్ పోస్టర్లను కొనరావుపేట బస్ స్టాండ్ ఆవరణలో ఆవిష్కరించారు రహదారి భద్రతా నియమాలు పాటించడం,హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు రహదారి భద్రతకు సహకరించి ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు.

# రోడ్డు భద్రత మాసోత్సవం 2026

## జిల్లాలో అవగాహన కార్యక్రమాలు ప్రారంభం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జనవరి 6:** జిల్లా రవాణా అధికారి ప్రకారం, 2026 జనవరిలో రోడ్డు భద్రత మాసోత్సవంని ఘనంగా నిర్వహించేందుకు జిల్లా పరిషత్, పాఠశాలలు, మోటారింగ్ స్కూల్స్ తదితర విభాగాలతో ముందస్తు సమన్వయ సమావేశాలు ప్రారంభించబడినట్లు తెలిపారు.వేడుకల్లో విద్యార్థులు, డ్రైవర్లు, స్థానికులు పాల్గొని ట్రాఫిక్ నియమాలపై అవగాహన పొందనున్నారు. కార్యక్రమాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, జాతీయ రహదారి శాఖ, మోడల్ స్కూల్స్, మోటారింగ్ ట్రైనింగ్ కేంద్రాలలో చేపట్టబడ్డాయి.జిల్లా రవాణా అధికారి "ప్రతి పౌరుడు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం అత్యవసరం. ఇలా చేసినపుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి" అన్నారు.




# జనవరి 10న తుది ఓటరు జాబితా విడుదల

**- అదనపు కలెక్టర్ బి.వేణు**

**పట్టణాలలో ఓటరు జాబితా పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి-06:** జిల్లాలో ఉన్న మూడు మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటరు తుది జాబితా జనవరి 10న విడుదల చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ డి వేణు తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో మున్సిపాలిటీ లలో ఓటరు జాబితా తయారీ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వారిగా పట్టణాలలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను జనవరి 1న విడుదల చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 వార్డులు, పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో 36 వార్డులు, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 15 వార్డులు, మంథని మున్సిపాలిటీ పరిధిలో 13 వార్డుల పరిధిలో మొత్తం 2 లక్షల 58 వేల 59 మంది ఓటర్ల తో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేసామని



అన్నారు.డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని వాటిని పరిష్కరించి జనవరి 10 నాటికి తుది ఓటర్ జాబితా విడుదల చేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లు వెంకటేష్ , మనోహర్, రాజకీయ పార్టీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# రామగుండం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం

**-క్యాథ్ ల్యాబ్ ను ప్రారంభించాలి-సరిపడా నిధులు కేటాయించండి**

**-మందులు కొరత లేకుండా చూడండి-అసెంబ్లీలో రామగుండం ఎమ్మెల్యే వినతి**

**గోదావరిఖని , జనవరి 6(ప్రజా జ్యోతి):** రామగుండం కార్మిక క్షేత్రంలో ప్రజల అవసరం కోసం పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదని,ఇందుకోసం మరిన్ని నిధులు కేటాయించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం అసెంబ్లీ సమావేశాలలో రామగుండం సమస్యలపై మాట్లాడారు.3లక్షల జనాభా ఉన్న కోల్ బెల్టు ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి సరిపోవడం లేదని,రూ.140 కోట్ల వ్యయంతో కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రిని పూర్తి చేయాలని కోరారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆసుపత్రిని పూర్తిచేస్తే ప్రజలకు వైద్య అవసరాలు తీర్చినట్లు అవుతుందన్నారు.ప్రభుత్వ ఆస్పత్రిలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు.ఆసుపత్రి లో నిత్యం 2వేల వరకు అవుట్ పేషెంట్లు వస్తూ ఉంటారని,వారికి సరిపడా,అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. రూ.20 కోట్లతో నిర్మించిన క్యాథ్ ల్యాబ్ ను ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రులను ఎమ్మెల్యే కోరారు.పారిశ్రామిక ప్రాంతంలో అధికంగా కాలుష్యం వల్ల గుండెపోటు మరణాలు ఎక్కువవుతున్నాయని,వాటిని



నివారించేందుకు అధునాతన వైద్య పరికరాలను ఏర్పాటు చేయాలని, ఇవ్వాటికే సింగరేణి,ఎన్టీపీసీ సి ఎస్ ఆర్ నిధులతో ఆసుపత్రులను మరింతగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో సింగరేణికి సంబంధించిన రూ.500 కోట్ల నిధులతో మెడికల్ కాలేజీని నిర్మించగా ప్రస్తుతం అందులో మరిన్ని సదుపాయాల కోసం నిధులు కేటాయించాలని కోరారు.ఈ ప్రాంతాన్ని మెడికల్ హబ్ గా తీర్చిదిద్ది,పూర్తిస్థాయిలో వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.రామగుండంలో 350 పడకల సామర్థ్యంతో కొత్త ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం అత్యవసరమని,ఇందుకోసం అవసరమైన నిధులు కేటాయించాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు.ప్రజల ఆరోగ్య భద్రతే తమ ప్రాధాన్యమని,అత్యాధునిక వైద్య సదుపాయాలతో రామగుండం ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నట్లు రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

**-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన లేబర్ కార్డులను కార్మికులు వినియోగించుకోవాలి**

**-మంథని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రవీందర్**



**ముత్తారం జనవరి,06 (ప్రజా జ్యోతి):** పెద్దపల్లి జిల్లా భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (ట్రేడ్ యూనియన్) జిల్లా నాయకుల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు ఆధ్వర్యంలో మంథని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రవీందర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను కార్మికులందరూ వినియోగించుకోవాలని అన్నారు. కార్మికులందరూ తప్పనిసరిగా లేబర్ కార్డు చేయించుకోవాలని,లేబర్ కార్డు సమయం అయిపోకముందే రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. కార్మికులకు లేబర్ కార్డు పరంగా ఎటువంటి సమస్యలు ఉన్న ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్య పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఇటిక్యాల సుధాకర్,జిల్లా కమిటీ మెంబర్ రాచర్ల చంద్రమౌళి,మంథని మండల అధ్యక్షులు చింతకింది శంకర్,ఆఫీస్ అసిస్టెంట్ రాములు పాల్గొన్నారు.

# అక్యుప్రెషర్,సుజోక్, వైబ్రేషన్ థెరపీచికిత్స ముగింపుసందర్భంగా డాక్టర్లకు కొండ దేవయ్య సన్మానం



**వేములవాడ జనవరి, 6: ప్రజాజ్యోతిః**
ఎలాంటిమందులులేకుండ శరీరంపైఒత్తిడికలిగించి,అయస్కాంత పద్ధతుల్లోజబ్బులకుచికిత్సచేశారు.బీసీసాధికారితసంఘంఆధ్వర్యం లో వేములవాడ మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర భవనంలో జనవరి1నుండి6వరకువిజయవంతంగా, ఉచిత ఆరోగ్య క్యాంప్ జరిగిందని,క్యాంపులోడాక్టర్లు టీహెచ్.ముకేష్ చౌదరిఅక్యుప్రేషర్లో డి.ఏ.టీ,మరియు గురుప్రీత్ సింగ్ అక్యుప్రెషర్లో డి.ఏ.టీ,చోరా పటేల్పాల్గొనిమోకాలినొప్పులు,ఉభకాయం,రక్తపోటు,మధుమేహ ం,గ్యస్ మలబద్దకం,గర్భాశయనొప్పి,వెన్ను, కీళ్ళ నొప్పులు,దీర్ఘకాలికతలనొప్పి,సయాటికా,కంటి,ముక్కు,గొంతు,చె సమస్యలు,ఎత్తుపెరగడం,పక్షవాతం,ఫైల్స్,మొలవ్యాధి,డిప్రెషన్,వ ానసికఒత్తిడి,చేతుల్లో,పాదాల్లోతిమ్మిరిజలదరింపు వంటి వ్యాధుల నయం కొరకు పలువురికిచికిత్సచేశారనినిర్వాహకులు కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు,పొలాసనరేందర్ ఇంచార్జీ బీసీ సాధికారిత సంఘం ఉత్తరతెలంగాణ,బీసీసంఘంజిల్లానేతలుమారంకుమార్,కూరగా యల కొమురయ్య,ఉయ్యాల భూమయ్య,ఇళ్లందుల వెంకటేష్ అన్నారు. ఆరోగ్య క్యాంపులో చాల మంది ప సద్వినియోగపరుచుకున్నారని నిర్వాహకులు కొండ దేవయ్య పటేల్, పొలాస నరేందర్,మారం కుమార్ ,కూరగాయలకొముయ్యఇల్లందులవెంకటేస్తేలిపారు.రోగ్యమేమ హాబాగ్యమని,ఆరోగ్యంగా ఉంటేనేఅనుకున్నలక్ష్యాన్ని చేరుకుంటారని,అన్ని రంగాల్లో విజయంసాధిస్తారనినిర్వాహకులు బీసీ సాధికారిత సంఘం నేతలు తెలిపారు. ఇట్టి ఆరోగ్య ఉచిత క్యాంపులో రాజస్థాన్,ఛత్తీస్ గడ్ నుండి వచ్చి చికిత్సచేసినడాక్టర్లుటీ.హెచ్.ముకేష్ చౌదరి, గురుప్రీత్ సింగ్, చోరపటేల్ గార్లను నిర్వాహకులు కొండదేవయ్య,పొలాసనరేందర్,కూరగాయలకొమురయ్య,మారం కుమార్,ఇళ్ళందులవెంకటేష్తదితరులుశాలువాతోసన్మానించి,రా జన్నచిత్రపటాన్నిబహూకరించి,సన్మానము చేశారు. కార్యక్రమంలో నామాలపోశెట్టి, ఉ య్యాల భూమయ్య, అయిలవేని నర్సయ్య,కొండ కనుకయ్య, ఏట్టెం సాయికృష్ణ,అయిలవేనిరాజు,చింతల రామస్వామి గౌడ్, దుంపటపెల్లిరాజేశం,తిరుపతి,పొత్తూరిలింగయ్యతదితరులుపాల్గొ న్నారు.

# ప్రజా బాట కార్యక్రమాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**డి. ఈ ప్రభాకర్**




**ముత్తారం జనవరి ,06 (ప్రజా జ్యోతి):**
విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో భాగంగా విద్యుత్ సిబ్బందితో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాబాట కార్యక్రమన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్పీడీసీఎల్ మంథని డి.ఈ ప్రభాకర్ తెలిపారు మంగళవారం రోజున మండలంలోని దర్యాపూర్ సర్పంచి రాజయ్య గ్రామంలో విద్యుత్ అధికారులతో కలిసి ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారుల కి ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా డి.ఈ ప్రభాకర్, ఏ.ఈ రాజేందర్, సబ్ ఇంజనీర్ సంతోష్ రెడ్డిలను సర్పంచ్ రాపెల్లి రాజయ్య శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామంలో క్షత్రస్థాయిలో పర్యటించి రైతులను విద్యుత్ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్తు లైన్లను పరిశీలించి ఏమైనా సమస్యలు ఉన్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని త్రాగునీరు అందించే బావికి గత కొంతకాలంగా విద్యుత్తు సదుపాయం లేకపోవడంతో గ్రామస్తులకు త్రాగునీరు అందించడంలో ఇబ్బంది అవుతుందని గ్రామ సర్పంచ్ అధికారులకు తెలిపారు. ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా స్పందించిన అధికారులు విద్యుత్ స్తంభాలు తెప్పించి విద్యుత్ సరఫరా చేశారు. అనంతరం విద్యుత్ లైన్ ఇవ్వడంతో గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా డి.ఈ ప్రభాకర్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను తెలుసుకోవడం కొరకు ప్రభుత్వం ప్రజాబాట కార్యక్రమం ద్వారా క్షత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందని ఏమైనా సమస్యలు ఉంటే విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకువస్తే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది ఎస్ ఎల్ ఐ రాజేశం, లైన్మెన్ రాజేష్, లైన్ ఇన్స్పెక్టర్ టీ. శ్రీనివాస్, అమీర్ అలీ, పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల**




**గోదావరిఖని , జనవరి 6(ప్రజా జ్యోతి):**
త్వరలో జరగనున్న రామగుండం కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి జెండా ఎగరవేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులురావుల రాజేందర్ పిలుపునిచ్చారు.మంగళవారం భారతీయ జనతా పార్టీ జనగామ మండల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రావుల రాజేందర్ మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో కార్పొరేటర్ అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో గెలిపించుకునే దిశగా కార్యకర్తలు పనిచేయాలని,మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునే దిశగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.బిజెపి జనగామ మండలం అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ పెద్దపెల్లి జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు మచ్చ విశ్వాస్,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,జనరల్ సెక్రటరీ ఇరుగురాల శివ కుమార్,బండారి శ్యామ్,జనగామ శివరాం,మామిడి సంపత్,తడగొండ నర్సయ్య,అంకార్ భారత్,పిట్టల కొమురయ్య,కుమ్మరి మల్లేష్,విశనాథ్,పృథ్వి,పంగ రవి,హర్ష పాల్గొన్నారు.

# సర్వే పరికరాలతో కచ్చితమైన కొలతల వివరాలు

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**పెన్ టెక్స్ రోవర్స్ పరికరాలు ప్రారంభం**




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి- 06 (ప్రజాజ్యోతి):**
అధునాతన పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలతో ఇండ్ల, స్థలాల కచ్చితమైన కొలతల వివరాలు అందుబాటులోకి వస్తాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. సర్వే అండ్ సెటిల్మెంట్ శాఖ హైదరాబాద్ నుంచి కేటాయించిన మూడు పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలు జిల్లాకు చేరుకోగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఇన్స్పెక్టర్ అఫ్ సర్వే శ్రీనివాస్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో నక్ష భూసర్వే కార్యక్రమం కింద పట్టణంలోని అన్ని గృహ, ఇతర అన్ని వివరాలను పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలతో కచ్చితమైన కొలతల వివరాలు నమోదు అవుతాయని వెల్లడించారు. దీంతో ప్రతి ఒక్క ఇంటి సరిహద్దులు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ఇతర ఖాళీ స్థలాల విస్తీర్ణం వివరాలు ఈ పరికరం ద్వారా సర్వే చేస్తారని, ఆ వివరాలు శాటిలైట్ లో నమోదు అయి, కచ్చితమైన సమాచారం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఇద్దరు డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్స్ వెంకటాచారి, వెంకటరత్నం, ఐదుగురు సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లకు పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలపై కంపెనీ బాధ్యుడు మూర్తి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాం రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రెవెన్యూ డివిజనల్ అధికారిని కలిసిన రంగారావుపల్లి

**సర్పంచ్ దాసరి శంకరయ్య**

**గంగాధర జనవరి 06:(ప్రజా జ్యోతి):**కరీంనగర్ జిల్లా సమీకృత




కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ ను గంగాధర మండలం రంగారావుపల్లి సర్పంచ్ దాసరి శంకరయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి శంకరయ్య...గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలపై మరియు రేషన్ కార్డులు తదితర అంశాల గురించి రెవెన్యూ డివిజనల్ అధికారితో చర్చించారు. సర్పంచ్ వెంట ఉప సర్పంచ్ ద్యావ బహదూర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కూరగాయలు మార్కెట్ భవనంలోకి సబ్ రిజిస్టర్ కార్యాలయం

**వేములవాడ జనవరి, 6:ప్రజాజ్యోతి** ః వేములవాడ శ్యామకుంటలోని



కూరగాయలు మార్కెట్ భవనంలోకి సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. సుమారు మూడు కోట్ల తో నిర్మించిన ఈ భవనం రెండేళుగా ఖాళీగా ఉంది, ప్రస్తుతం అద్దెభవనంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మార్చుకోనేందుకు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ ఇటీవల ఇ భవనాన్ని పరిశీలించారు అద్దె అంశం పై మునిసిపల్ అధికారులు తో చర్చలు జరుగుతున్నట్లు తెలిచింది.

# పిచ్చికుక్కల స్వైర విహారం పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు

**ముస్తాబాద్, జనవరి 6( ప్రజా జ్యోతి ):** ప్రాంతంలో పిచ్చికుక్కల స్వైర విహారం ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో రహదారులపై తిరిగే పాదాచారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంపులుగా తిరుగుతున్న కుక్కలు ఒక్కసారిగా దాడి చేసే ప్రయత్నం చేయడంతో ప్రజలు భయంతో పరుగులు తీసే పరిస్థితి నెలకొంది.ఇటీవల కొన్ని రోజులుగా పిచ్చికుక్కలు పలువురిపై దాడి చేసిన సంఘటనలు చోటు చేసుకున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో చిన్నపిల్లలను బయటకు పంపాలంటే తల్లిదండ్రులు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా రాత్రి సమయాల్లో రోడ్లపై నడవడం ప్రమాదకరంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి పిచ్చికుక్కల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని,



కుక్కలను పట్టుకుని సంరక్షణ కేంద్రాలకు తరలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే మరింత పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నా రూ

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సహస్ర దీపాలంకరణ

**జమ్మికుంట, జనవరి 06 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస మహోత్సవాల సందర్భంగా సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు హరికృష్ణమా చార్యులు, వేణుగోపాల చార్యులు తెలిపారు. ఆలయ చరిత్రలో తొలిసారిగా స్వామివారికి దిష్టి నివారణార్థం ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని జనవరి 8 గురువారం ఉదయం 4:30 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేవస్థానాన్ని దీపాల కాంతులతో సర్వాంగసుందరంగా అలంకరించనుండగా, సహస్ర దీపాల వెలుగుల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు జరగనున్నాయని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సహస్ర దీపాలంకరణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షలను పొందాలని కోరారు.. ఈ కార్యక్రమంలో



ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా, సభ్యులు పుల్లూరు శ్రీనివాస్, పుల్లూరి ప్రభాకర్ రావు, రాజిరెడ్డి, సమ్మయ్య, వెంకటేష్, సంపత్ రావు, రఘోతం రెడ్డి, నాగుల వేణుగోపాల్, వీరన్న, డాక్టర్ సురేష్, సత్యనారాయణ, కుమార్‌తో పాటు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ గా మారం సందీప్ నియామకం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి 6:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 44వ రాష్ట్ర మహాసభల్లో పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మారం సందీప్ను స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్గా ఎన్నిక చేసింది. మహాసభలు శంషాబాద్‌లో 3, 4, 5 తేదీల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి.రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ , రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు నూతన కార్యవర్గాన్ని ప్రకటించగా, మారం సందీప్‌ను స్టేట్ వర్కింగ్ కమిటీలో విధులు చేపట్టేలా



పేర్కొన్నారు.గతంలో మారం సందీప్ కళాశాల అధ్యక్షుడు, నగర ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి నగర కార్యదర్శి, జిల్లా కన్వీనర్, ఎస్ ఎఫ్ డి రాష్ట్ర కో-కన్వీనర్గా బాధ్యతలు నిర్వహించారు.తన నియామకం పట్ల మారం సందీప్ విద్యార్థి సమస్యల పరిష్కారం, విద్యార్థుల్లో జాతీయ భావజాల విస్తరణ కోసం కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ నియామకం హర్షం వ్యక్తంచగా, పెద్దపల్లి జిల్లా ప్రముఖులు, పెద్దలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# టీఎన్జీఓ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

## జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా ఆవిష్కరణ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి),,** జనవరి 6 పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ సంఘం 2026 వాల్ మరియు టేబుల్ క్యాలెండర్‌ను మంగళవారం ఐడీఓసీ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగులు ప్రజా సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తోందని, ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరడం కోసం చర్యలు తీసుకోవాలని, విద్య, వైద్య రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపే బాధ్యత ఉద్యోగుల మీద ఉందని పేర్కొన్నారు.తదుపరి కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ శ్రీ బొంకూరి శంకర్ మాట్లాడుతూ, క్యాలెండర్ జిల్లా ఉద్యోగుల ఐక్యతకు గుర్తుగా నిలుస్తుందని, సమస్యల పరిష్కారంలో టీఎన్జీఓ ఎల్లప్పుడూ ముందుంటుందని



చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ అధ్యక్షులు అనిత, కోశాధికారి ఆడెపు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య, పబ్లిసిటీ సెక్రటరీ మహేంద్ర రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీ అయిరెడ్డి సందీప్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, సభ్యులు స్వప్న, శ్రీధర్, విష్ణు, రవి, శ్రీనివాస్, శిల్ప, సౌమ్య, అన్విత, ఉమ, రాజేష్, రజీ, ప్రమోద్, రాజన్న, తిరుపతి, సాధిక్, అఖిల్, నిఖిల్ పాల్గొన్నారు.నిర్వాహకులు, సభ్యులు కార్యక్రమానికి ఘనతనిస్తూ, జిల్లా ఉద్యోగుల ఐక్యతను, సంక్షేమ అభివృద్ధిని ప్రోత్సహించేలా ఈ క్యాలెండర్ ఉపయోగపడుతుందని అన్నారు.

# గంజాయి విక్రయదారులు అరెస్ట్

## సీఐ వెంకటేశ్వర్లు





**కోనరావుపేట: జనవరి.06(ప్రజా జ్యోతి):** గంజాయి విక్రయ దారులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం. కోనరావుపేట మండలం కొలనూరు చెరువు కట్ట వద్ద గంజాయిని విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ ప్రాంతానికి వెళ్లగా ముగ్గురు వ్యక్తులు మాలోతు వంశి, బానోతు ఆనంద్,పృథ్వీరాజ్ లు తప్పించుకునే ప్రయత్నం చేయగా.వారిని పట్టుకోగా వారి వద్ద ఉన్న 50 గ్రాముల గంజాయి,ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని రిమాండ్ తరలించినట్లు తెలిపారు ఇందుకోసం ప్రతిభ కనబరిచిన ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, కానిస్టేబుల్స్ విశాల్, నాగరాజు,తిరుపతి లను అభినందించినట్లు తెలిపారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

## వట్టిమల్ల లో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

## కోనరావుపేట ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి

**కోనరావుపేట: జనవరి.06(ప్రజా జ్యోతి):** మూలవాగు నుండి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకున్నట్లు కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిన ఇస్లావత్ విజయ్ తన జాన్డీర్ ట్రాక్టర్ తో గ్రామ పరిధిలోని మూల వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా పోలీస్ సిబ్బంది ట్రాక్టర్ను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కేసులు నమోదు చేస్తామని ఎవరికి మినహాయింపు ఉండదని స్పష్టం చేశారు ప్రజలు సహకరించి అక్రమ ఇసుక రవాణా విషయాలను పోలీసులకు వెంటనే తెలియజేయాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.





# పరుధులకు లోబడి పాలన నిర్వహించాలి

## - ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్

## - నూతన సర్పంచులతో ప్రత్యేక సమావేశం

**రామడుగు,జనవరి06(ప్రజా జ్యోతి) :** పరుధిలకు లోబడి పాలన ప్రజలు ఇచ్చేలా చేయాలని రామడుగు మండలం ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్ కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా రామడుగు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్లతో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామంలో సర్పంచులు కొన్ని సమయాల్లో పరుదులకు లోబడి ఉండాల్సి ఉంటుందని అన్నారు.సమావేశం అనంతరం నూతన సర్పంచులకు శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వరి,తహసిల్దార్ రాజేశ్వరి,పలువురు అధికారులు పాల్గొన్నారు.




# ఘనంగా రెండో రోజు గాయత్రి డిగ్రీ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 6: . జిల్లాలోని రంగాపూర్ గ్రామంలో గాయత్రి డిగ్రీ & పీజీ కళాశాల రెండవ రోజు ఎన్ఎస్ఎస్ శిబిరం ఘనంగా జరిగింది . శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఈ. మనోహర్ విద్యార్థులకు పర్సనాలిటీ, క్యారెక్టర్ బిల్డప్, పెద్దల పట్ల వినయ విధేయతపై సూచనలు ఇచ్చారు. అనంతరం ఎన్ఎస్ఎస్ జెండా ఆవిష్కరణతో ర్యాలీ ప్రారంభమై, యువత మద్యపానం, డ్రగ్స్ వాడకానికి వ్యతిరేక నినాదాలతో గ్రామంలో పర్యటించారు.ర్యాలీ తర్వాత జడ్పీ హైస్కూల్ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్.ఎమ్. పీ. శారద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. సమద్, అధ్యాపకురాలు ఎన్. ఆమని పాల్గొన్నారు.



# సర్పంచుల చేతుల్లోనే బహుజన వాద భవిష్యత్తు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జనవరి 6: పెద్దపల్లి జిల్లాకు చెందిన సుమారు వందమంది సర్పంచులను మంగళవారం రోజున మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ బి. చంద్రకుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచులకు పంచాయతీరాజ్ చట్టంలోని ముఖ్య అంశాలు, పరిపాలన బాధ్యతలు, మతసామరస్య, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను వివరించారు.జస్టిస్ చంద్రకుమార్ చెప్పారు, సర్పంచుల చేతుల్లోనే బహుజన వాద భావజాలం పల్లెల వరకు విస్తరిస్తుందని, సర్పంచులు ప్రేమతో గ్రామ ప్రజల కోసం విధానాలను అమలు చేయాలి. ఆరోగ్య కారణాలతో మహిళా సర్పంచులు సమావేశాలకు రాకపోయినా, వారి పదవీ ప్రమాదం లేదు అని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంధ వేణి సునీత, జిల్లా కాపు సంఘం నాయకులు, సర్పంచులు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# తెలంగాణ టీచర్స్ యూనియన్‌ముత్తారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం

ముత్తారం జనవరి ,06 (ప్రజా జ్యోతి): తెలంగాణ టీచర్స్ యూనియన్ టి .టి. యు, ముత్తారం మండల అధ్యక్షులుగా ప్రాథమిక పాఠశాల కాజిపల్లిలో విధులు నిర్వహిస్తున్న వి. అనిల్ కుమార్ ని, ప్రధాన కార్యదర్శిగా ప్రాథమికోన్నత పాఠశాల సీతంపేటలో విధులు నిర్వహిస్తున్న ఫిలిప్ ప్రసాద్, ఉపాధ్యక్షులు గా ప్రాథమిక పాఠశాల జిల్లెల్లపల్లి లో పనిచేస్తున్న తిరుపతి, మహిళా ఉపాధ్యక్షురాలిగా ప్రియాంక ని నియమిస్తున్నట్లు జిల్లా టీచర్స్ యూనియన్ అధ్యక్షులు కుల్ల రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మన్సూర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా





నూతనంగా నియమితులైన మండల అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని, ప్రభుత్వానికి ఉపాధ్యాయుల గళం బలంగా వినిపించే విధంగా తెలంగాణ టీచర్స్ యూనియన్‌ను ముందుకు నడిపిస్తానని తెలిపారు.ఉపాధ్యాయుల హక్కులు, సంక్షమం, అలాగే విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా, మండల సంఘం నాయకులకు, ఉపాధ్యాయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరుచేయాలి

**--పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**



జగిత్యాల టౌన్, జనవరి 06,ప్రజాజ్యోతి: వేసవి సెలవులలో _పాసిటీ బిల్డింగ్ శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలి అని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ వారు కోరారు గత వేసవి సెలవులలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విషయాల వారి గా ఐదు రోజుల_పాసిటీ బిల్డింగ్ శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ శిక్షణా తరగతులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్ లకు ధమాషా పద్ధతిలో సంపాదిత సెలవులు మంజూరు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాము కి పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పూటూరి మహేశ్ వినతి పత్రం అందజేశారు.

# హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**



కరీంనగర్ టౌన్ జనవరి 6 (ప్రజా జ్యోతి ): ప్రభుత్వ సంక్షమ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రోజున సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కారా?నా గడ్డ లోని ప్రభుత్వ షెడ్యూల్ కులముల బాలుర కళాశాల హాస్టల్ను సందర్శించి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు.నూతన హాస్టల్ నిర్మాణానికి వెంటనే టెండర్లు పిలిచి నిధులు వెంటనే విడుదల చేసి త్వరితగతిన హాస్టల్ నిర్మించాలన్నారు. పాత హాస్టల్ శిథిలావస్థలో ఉండడం మూలంగా వర్షాకాలం, గదుల్లోకి నీళ్లు రావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చలి తీవ్రత విపరీతంగా పెరగడంతో చన్నీటి స్నానంతో ఇబ్బందులు పడుతున్నారని, గ్లిజర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. చలికాలం చర్మవ్యాధులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో సంక్షమ హాస్టల్స్ ను సందర్శించి విద్యార్థుల సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. పేద విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా హాస్టల్ వసతి కల్పిస్తే ఉన్నత విద్యా ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. వసతి గృహవిద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుడి కందుల సత్యం, తిప్పారపు సురేష్, శ్రీకాంత్, కనకరాజు, అరవింద్, మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలి

**ఆర్టీసీ కరీంనగర్ ఆర్ ఎం రాజు**

గోదావరిఖని , జనవరి 6(ప్రజా జ్యోతి): మేడారం జాతరకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ కరీంనగర్ ఆర్ఎం బి.రాజు ఆదేశాలు జారీ చేశారు.మేడారం మహాజాతరను పురస్కరించుకొని మంగళవారం ఆయన గోదావరిఖని డిపోనుసందర్శించారు.అనంతరండిపోసూపర్వైజర్లకు,డ్రైవర్,కండక్టర్,గ్యారేజ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ ఎం మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుండి జరుగనున్న మహా మేడారం జాతరకు వచ్చు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రవాణా సౌకర్యాన్ని కల్పించాలని,డిపో ఉద్యోగులంతా అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో కరీంనగర్ రీజినల్ డిప్యూటీ మేనేజర్ (ఆపరేషన్) ఎస్.భూపతి రెడ్డి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్)పి.మల్లేశం,గోదావరిఖని డిపో మేనేజర్ యం.నాగభూషణం,అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్)_గీతాకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్(మెకానికల్)యం.సంధ్యారాణి,ఎంప్లాయూస్ వెల్ఫేర్ బోర్డు మెంబర్స్ రవీందర్ రెడ్డి,పద్మావతి గౌడ్ పాల్గొన్నారు.



# కోరుట్ల మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ టికెట్ల రచ్చ

**అసలైన కార్యకర్తలకా లేక బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన వారికా**

**కష్టపడ్డ వారికే టికెట్లు కేటాయించాలని కార్యకర్తల డిమాండ్**

**కోరుట్ల,జనవరి 06 ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల హడావుడి మొదలవుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ టికెట్ల పంపిణీపై కోరుట్ల పట్టణంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడి, అధికారంలో లేకున్నా కాంగ్రెస్ జెండాను మోసిన నిఖార్సయిన కార్యకర్తలకు టిక్కెట్లు దక్కుతాయా.. లేక టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి జంప్ చేసిన నాయకులకే ప్రాధాన్యం దక్కుతుందా.. అనే ప్రశ్నలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. టిక్కెట్ల కేటాయింపు అంశం ఇప్పుడు పార్టీ కార్యాలయాలకే పరిమితం కాకుండా సోషల్ మీడియాకు చేరింది. ఫేస్‌బుక్, వాట్సాప్ స్టేటస్ లలో, ఇతర సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ కోసం ప్రాణం పెట్టినవారికి టిక్కెట్లు ఎక్కడ.. నిన్న బిఆర్ఎస్.. ఇవాళ కాంగ్రెస్.. రేపు ఎవరు..కొవర్టు రాజకీయాలకు మళ్లీ తావా..అంటూ ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. కోరుట్ల పట్టణంలోని పలు వార్డుల్లో దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలు ఉన్నారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా, పార్టీ కార్యక్రమాల్లో ముందుండే వీరికి ఈసారి కూడా పక్కన పెట్టే పరిస్థితి వస్తుందేమో అన్న భయం పట్టుకుంది.పార్టీ కోసం కష్టపడినవారిని పక్కన పెట్టి, ఎన్నికల ముందు మాత్రమే వచ్చినవారికి టికెట్లు ఇస్తే అది అన్యాయం అని కార్యకర్తలు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన కొందరు నేతలు మున్సిపల్ టిక్కెట్ల కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇలాంటి వారికే టికెట్లు ఇస్తే, అది పార్టీని నమ్ముకున్న అసలైన కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తుందని కాంగ్రెస్ వర్గాలే అంటున్నాయి. కోరుట్ల రాజకీయాల్లో గతంలో 'కొవర్టు అభ్యర్థులు' అనే ఆరోపణలు పెద్ద చర్చకు దారితీశాయి. ఇప్పుడు మళ్లీ అదే తరహా పరిస్థితి వస్తుందా.. కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసి, లోపల మరో పార్టీకి అనుకూలంగా పనిచేసే అభ్యర్థులు వస్తారా.. అనే అనుమానాలు కార్యకర్తల్లో బలపడుతున్నాయి. అధిష్టానం నిర్ణయంపైనే ఆశలు ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం కీలకంగా మారింది. నిబద్ధత గల కార్యకర్తలకు టిక్కెట్లు ఇస్తే పార్టీ బలోపేతం అవుతుందని, లేదంటే అంతర్గత అసంతృప్తి పెరిగి ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టికెట్లపదవుల కోసం కాదూ పార్టీ భవిష్యత్తు కోసం ఇవ్వాలి. ఎన్నికల ముందు వచ్చిన వారికి కాదూ ఏళ్లుగా కాంగ్రెస్ కోసం నిలబడ్డవారికి న్యాయం చేయాలి అన్నదే కోరుట్ల కాంగ్రెస్ కార్యకర్తల ప్రధాన డిమాండ్ గా మారింది.

# ప్రజా మలుపు-2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నం అనిల్ చేతుల మీదుగా క్యాలెండర్ విడుదల**

**- ప్రజా సమస్యలపై నిరంతర పోరాటానికి ప్రజా మలుపు అంకితభావం**

**కోరుట్ల, జనవరి 06 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలో ప్రజా మలుపు తెలుగు దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అన్నం అనిల్ మాట్లాడుతూ,ప్రజా మలుపు పత్రిక ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ, పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు.ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా వ్యవహరిస్తూ, ప్రజా హక్కుల పరిరక్షణలో ప్రజా మలుపు పత్రిక చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.ప్రజా సమస్యలు, సామాన్యుల గళం, అణగారిన వర్గాల కష్టాలు నిరంతరం పత్రికలో ప్రతిబింబిస్తున్నాయని, నిజాయితీగల జర్నలిజంతో ప్రజా మలుపు ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ప్రజల పక్షన నిలబడి, నిర్భయంగా పోరాటం కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ



కార్యక్రమంలో ప్రజా మలుపు జిల్లా ప్రతినిధి హుస్సేన్,సీనియర్ రిపోర్టర్ నర్సయ్య,కత్తి రాజ్ శంకర్,మీర్జా ముక్రం బైగ్,శ్రీధర్,సుజాయిత్ అలీ తదితరులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జగిత్యాల జిల్లా ఎస్పీ ని కలిసిన జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం



**జగిత్యాల టౌన్, జనవరి 06,ప్రజాజ్యోతి:** ఇటీవల జరిగిన పట్టణ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ను కలిసి మొక్కను అందించారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలుపుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి మీడియా అని సమాజంలో ఉన్న ప్రజా సమస్యలను పత్రికల ద్వారా తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి శశిధర్, ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగరపు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్,కోశాధికారి బోయిని పల్లి శ్రీధర్ రావు, సంయుక్త కార్యదర్శులు బద్దంనారాయణరెడ్డి, గాజుల మహేష్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు,కట్కూరి సంతోష్ కుమార్, ఎండి సాబేర్ అలీ, డిండిగాల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# యువకునిపై కేసు నమోదు

**కొడిమ్యాల,జనవరి 06,(ప్రజాజ్యోతి):** కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన యువకుడు అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేయడంతో యువతి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై సందీప్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**కొడిమ్యాల,జనవరి 06,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని అంగడిబజార్లో తెలంగాణ సాంస్కృతిక సారథి వారి ఆధ్వర్యంలో పరిశుభ్రత,గంజాయి,ప్లాస్టిక్ వాడకం నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు.పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని,గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని వివరించారు.అలాగే ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టాన్ని తెలియజేస్తూ ప్రత్యామ్నాయాల వినియోగంపై సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి,స్థానికులు,యువకులు పాల్గొన్నారు.


# అర్చకుల సంక్షేమానికి కృషి

**డిఎస్ అర్చకుల సంఘం అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి,**



**ఎండపల్లి,జనవరి 6 (ప్రజా జ్యోతి):** అర్చకుల సంక్షేమానికి , సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ధూప దీప నైవేద్య ఆలయాల్లో పూజలు చేస్తున్న అర్చకుల నూతన కార్యవర్గ అధ్యక్షులు పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి తెలిపారు, మంగళవారం రోజున వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీరామ భక్తాంజనేయ స్వామి ఆలయం ప్రాంగణం నందు ఉమ్మడి మండల ధూప దీప నైవేద్య అర్చకుల సమావేశం జరిగింది, ఈ సమావేశంలో అర్చకులు అందరూ కలిసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది, నూతన కార్యవర్గ అధ్యక్షులుగా ఎండపల్లి మండలానికి చెందిన పర్వతగిరి ప్రశాంత్ శాస్త్రి ఉండేద ,ఉపాధ్యక్షులుగా ఉట్నూరి గణేష్ చార్యులు కొత్తపేట, కార్యదర్శిగా తిప్పర్తి భూమయ్య చార్యులు బీర్సాని, కోశాధికారిగా పదిరే నారాయణ జగదేవ్ పేట, సహాయ కార్యదర్శిగా సింహాచలం నరేష్ శాఖాపూర్, ముఖ్య సలహాదారుగా ఎనగందుల సత్యనారాయణ, పైడిపల్లి, లతో కలిసి నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యుల సమక్షంలో పలు అంశాలు చర్చించడం, తోపాటు ప్రతి సమావేశానికి సకాలంలో అర్చకులు అందరు హాజరగుట అలాగే ముక్తేశ్వర స్వామి దేవాలయం నందు ఎ ,వంశీకృష్ణ శర్మ నూతన సభ్యత్వం తీసుకోవడం గురించి, హలో అంశాలు చర్చించి రెండు సంవత్సరాల కాలానికి నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందని, అర్చకుల యొక్క సమస్యల్ని ,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని,ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు, అనంతరం సభ్యులందరూ కలిసి నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు,

# ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్


VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.134/CMRF-LOC/2026, Dated:05-01-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:02-01-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of KODAM RAHITH, S/O SRINIVAS, H.NO.7-2-680, MANKAMMATHOTA, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh Fifty Thousand Only) to undergo SRNS ADVISED MEDICAL MANAGEMENT.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP

Copy to:
KODAM RAHITH,
S/O SRINIVAS,
H.NO.7-2-680, MANKAMMATHOTA, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

వేములవాడ జనవరి, 6: ప్రజాజ్యోతి.రాజన్నసిరిసిల్ల జిల్లాకు సిరిసిల్ల పట్టణంకుచెందినకోడంరోహిత్ అనారోగ్యసమస్యల వలనఅత్యవసర చికిత్సఅవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ ఆది(శ్రీనివాస్, తెలియజేయగా నేత్రక్షణ మేస్పందించినిమ్స్ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలుజరిపి ప్రత్యేకమైన చికిత్సఅందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వంనుండి 2,50,000 వేలుఆర్థికసహాయంగా వెంటనేవైద్యఖర్చులకుడబ్బులను మంజూరు చేపించారు.ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

**డిఆర్ఓ ముషీర్**




కొడిమ్యాల,జనవరి 06,(ప్రజాజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా నిషేధిత చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ ముషీర్ తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని పలు కిరాణం షాపులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చైనా మాంజా వినియోగించకుండా తనిఖీలు చేపడుతున్నామన్నారు.ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆనందరావు పాల్గొన్నారు.

# అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యాలి

**- మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు లింగమల్ల సదవలి రావు**

మహాముత్తారం,జనవరి 6. ప్రజాజ్యోతి :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు మహాముత్తారం మండలంలో తక్షణమే ప్రారంభించాలని బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు లింగమల్ల సదవలిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పేదోడి సొంతింటి కల నెరవేరేదెన్నడని ఆవేదన వ్యక్తం చేశాడు.ఇంకా ఎంతకాలం ఇల్లు ఇవ్వకుండా జాప్యం చేస్తారని ప్రభుత్వాన్ని దుయ్యబట్టాడు. మహాముత్తారం మండల కేంద్రంలో అనేకమంది పూరి గుడిసెలలో పరదాలు కట్టుకొని నివసిస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు నిజమైన అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు.ప్రజాపాలన ప్రభుత్వమని నాయకులు చెప్పుకోవడం కాదని ప్రజలు చెప్పుకోవాలని విమర్శించారు.

# వెనుజులపై అమెరికా దురాక్రమణ దారుణం

**ట్రంపు నియంతృత్వ పెత్తందారి పోకడలను వ్యతిరేకించాలి**

**ఎంసిపిఐ(యు) పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్**

చెన్నారావుపేట జనవరి 6 ( ప్రజా జ్యోతి): చెన్నారావుపేట మండల కేంద్రంలో స్వతంత్ర దేశమైన వెనుజులపై అమెరికా అత్యంత పాశవికంగా దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు మదురోను ఆయన భార్యను బంధించి న్యూయార్క్ తీసుకురావడం దారుణమని ఇలాంటి చర్యలను ప్రపంచ శాంతి కోరుకునే ప్రతి ఒక్కరు తీవ్రంగా వ్యతిరేకిస్తూ అన్నారు.

# ఆహ్లాదకరమైన కుమ్మరికుంట పార్కు ఎక్కడ పార్కు పచ్చదనపు పరిమళాలు ఎక్కడ

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్**



నర్సంపేట జనవరి 6 (ప్రజా జ్యోతి).: నర్సంపేట ఆహ్లాదకరమైన కుమ్మరికుంట పార్కు నిర్మాణం చేపడతామన్న హామీ ఏమైంది మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమాధానం చెప్పాలని, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు. కుమ్మరికుంట పార్కు స్థలాన్ని పరిశీలించి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోనీ కుమ్మరికుంట చెరువును దాదాపు రూ..3.50 కోట్లతో 14 ఎకరాల విస్తీరణలో ఆహ్లాదకరమైన పచ్చని కుమ్మరికుంట పార్కును నిర్మాణం చేస్తామన్న హామీ నిధులు ఏమైన్నాయో నర్సంపేట ప్రజలకు సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని ప్రశ్నించారు,200 కోట్లతో నర్సంపేటను మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానని కలర్ ఫోటోల ద్వారా బ్రోచర్ రిలీజ్ చేసిన నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులు ఎందుకు చేపట్టలేదో సమాధానం చెప్పాలన్నారు అనేక హామీలతో పదేండ్లు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఐదేళ్లు సివిల్ సప్లై శాఖ చైర్మన్ గా ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న మీరు ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు ఇవ్వలేకపోయారు,దళితులకు మూడెకరాల భూమి ఎందుకు ఇయ్యలేకపోయావు, ఇంటికి ఒక ఉద్యోగం ఎక్కడ ఎటుపోయింది, కేజీ టు పీజీ ఉచిత విద్యా ఎవ్వరికీ ఇచ్చావు ఎక్కడ ఇచ్చావు, ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో హామీలు, వాటినన్నిటిని కప్పిపుచ్చుకోవడానికి నేడు ప్రజా ప్రభుత్వంలో శాసనసభ్యులు దొంతి సారాధ్యంలో అభివృద్ధి చెందుతున్న నర్సంపేటను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లలోనే అభివృద్ధి చేస్తే లేదని అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని మా నాయకుడు స్థానిక శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి పై రాజకీయ లబ్ధికోసం విమర్శించడం తగదన్నారు, మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పై కమిషన్లు తీసుకుంటున్నారంటూ ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మేము సూటిగా సవాల్ విసురుతున్న మా నాయకుడు ఎక్కడైనా ఒక్క రూపాయి కమిషన్లు తీసుకున్నట్టు నిరూపిస్తే మేం దేనికైనా సిద్ధమని అన్నారు,కమిషన్ల పేరుతో దండాల పేర్లతో, భూ దండాల పేర్లతో, దండుకున్నది మీరు మీ నాయకత్వం అనే విషయాన్ని మరవద్దన్నారు,స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నేతృత్వంలో నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్న విషయాన్ని మరోమారు గుర్తు చేస్తున్నాము 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి పేదల ఆత్మగౌరవాన్ని పెంచాం,పదేండ్ల మీరు ఇవ్వని రేషన్ కార్డులు, మేము అధికారంలోకి రాగానే నూతన రేషన్ కార్డులను ఇచ్చి పేదలకు సన్నబియ్యం అందించి పేదల ఆకలి తీరుస్తున్నాం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం,500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం,మహిళలకు తోడ్పాటుకు ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు,పెట్రోల్ బంకులు,ఆర్టీసీ బస్సులు,వడ్డీలేని రుణాలు,ఇచ్చింది ఇస్తోంది మేము కాదా,ఏకకాలంలో రైతులకు 2లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్, ఆరోగ్యశ్రీ వైద్యాన్ని10 లక్షలకు పెంపు, వంటి అనేక పథకాలను అమలు అందిస్తుంది మా ప్రభుత్వం కాదా నియోజకవర్గానికి 1000 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి అందులో 608 కోట్లుకు నిధులు తీసుకొచ్చి సీఎం రేవంత్ రెడ్డి చే శంకుస్థాపనలు చేయించిన ఘనత మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కీ దక్కుతుందన్నారు, అంతే కాకుండా నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, నేడు మున్సిపల్ శాఖ ద్వారా నర్సంపేటకు 59 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి ఉత్తర్వులను తుసుకోచ్చింది మా నాయకుడు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కాదా అని అడుగుతున్నాము, అంతే కాకుండా మా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పై ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ బడా నేతలు, చోటామోటా నేతలు ప్రెస్ మీట్ ల ద్వారా మాట్లాడుతూ వారి తాతగారైన పెండెం కట్టయ్య పేరు చెప్పుకొని రాజకీయాలు చేయడం తప్ప మీకు రాజకీయ ప్రస్తావనే లేదంటూ వారి వయస్సు గురించి మాట్లాడడం జరిగింది, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఏనాడు వారి తాతగారి పేరు చెప్పుకొని రాజకీయాలు చేయలేదు అనే మాటను వారికి గుర్తు చేయదలుచుకున్నాం, వారి తాత ఆశయాలతో మా నాయకుడు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నాయకత్వాన్ని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో 2014లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికై, పట్టణ ప్రజలకు అనేక సేవలను అందించి 2018 జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వారి సతీమణిని పెండెం లక్ష్మరామానంద్ ని కౌన్సిలర్ గా గెలిపించుకొని చేస్తున్న సేవలను గుర్తించిన మా నాయకుడు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వారి వద్ద ఉన్న పీసీసీ పదవిని పెండెం రామానంద్ కి ఇవ్వడం జరిగిందన్నారు, రాజకీయానికి వయస్సుకు ఏం సంబంధం మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ బడా నేతలు ఒకవైపు నిలిస్తే, పట్టణ ప్రజలు మాలాంటి సామాన్య కాంగ్రెస్ పార్టీ నాయకుల వైపు నిలిచి దాదాపు 5వేలకు పైగా మెజారిటీ పట్టణ ప్రజలు ఇచ్చారని గుర్తు చేశారు, రాజకీయాల్లో చిన్న పెద్ద వయస్సును చూసి వారికి రాజకీయాల్లో పదవులను కట్టబెట్టే నాయకుడు కాదు మా నాయకుడు నాలాంటి యువకులకు నియోజకవర్గస్థాయిలో పదవులను ఇచ్చి ఎంతోమంది యువకులకు సర్పంచులుగా అవకాశాలను కల్పించి వారిని సర్పంచులుగా గెలిపించుకున్న గొప్ప నాయకుడు ప్రజా నాయకుడు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గురించి మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాలని అన్నారు, నియోజకవర్గ ప్రజలు మీకు పదేండ్లు అధికారాన్ని కట్టబెడితే పట్టణాన్ని అభివృద్ధి చేయకుండా శిలాఫలకాలు వేసి అభివృద్ధి చేయకుండా పారిపోయిన మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని నర్సంపేట పట్టణానికి మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ప్రశ్నిస్తున్నాము..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుడు కొర్ర రాహుల్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గద్ద అఖిల్, మహమ్మద్ సల్మాన్,యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య గణేష్, మందుల గణేష్,వంగ ప్రేమ్, చిగురు అరుణ్,సాయి,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ ఉద్యమ కళాకారు ల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ ఎల్లన్న**



పాలకుర్తి జనవరి 06/ ప్రజా జ్యోతి/ మండల కేంద్రంలోని నల్ల నరసింహులు విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరు దీక్ష వాల్ పోస్టర్ల ను ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం విడుదల చేయడం జరిగినది. అనంతరం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ ఎల్లన్న మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమ కళాకారులు ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని, నేటి వరకు ఉద్యమకళ అధికారులు ఎలాంటి ఫలితం ఆశించలేదని తెలిపారు. ఈనెల 20న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ తెలంగాణ ఉద్యమకారుల పోరు దీక్షలు తెలంగాణ 33 జిల్లాల నుండి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని దీక్ష ను విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో షాపల్లి రమేష్, అందే సోమయ్య, దప్పు సోమేష్, దప్పు సునీల్, ఉద్యమ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.